# SSS Programme
## SETHU PHASE - 1 Report
## Samalakot Mandal

Padala Charitable Trust

SSS Programme

SWECHHA
(Menstrual Hygiene & Emotional Changes)

SETHU
(A Bridge for your Career)

SET
(Life Skills, Motivation and Leadership)

Sponsored by - Shri. Boddu P Varma & Smt. Bharathi, SLO

## 1. SSS ప్రోగ్రాం పరిచయం - SSS Programme Introduction

**1. SET :** జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం మరియు నాయకత్వ లక్షణాలపై అవగాహనా కార్యక్రమం.

**2. SWECHHA :** కౌమారదశలో ఉన్న ఆడపిల్లలకు ఆ వయస్సులో వచ్చే శారీరక మరియు మానసిక మార్పుల గురించి అవగాహనా కార్యక్రమం.

**3. SETHU :** జీవన నైపుణ్యాలు, కెరియర్ & ఉద్యోగ అవకాశాలపై అవగాహనా కార్యక్రమం.

ఈ మూడు కార్యక్రమాలని ఒకే ప్రాజెక్ట్ గా మలచి, మండలాల వారీగా ప్రభుత్వ పాఠశాలల్లోని 9వ తరగతి విద్యార్థులకు అందిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నాము.

## 2. సేతు ప్రోగ్రాం ఆవశ్యకత / సమస్య - Importance

- **లక్ష్యం పై అవగాహన అవసరం :** ఆధునిక కాలంలో విద్యా రంగంలో కలిగిన మార్పుల కారణంగా, ప్రస్తుతం హై స్కూల్ స్థాయి లో ఉన్న విద్యార్థులకి లక్ష్యం యొక్క ఆవశ్యకత తెలియడం లేదు. పాఠ్యాంశాలు కేవలం మార్కులకే పరిమితం అవడం వలన లక్ష్యం యొక్క నిర్వచనం 10/10 అనే పరిస్థితి ఏర్పడింది. దీని నుండి బయటపడేలా చేసి, లక్ష్యం పై అవగాహన పెంచడం అవసరం. అలాగే, తమకున్న నైపుణ్యాలకి, ఆసక్తికి తగ్గ కెరీర్ ఎంపిక సందిగ్ధతను తొలగించాల్సిన అవసరం ఉంది.
- **కెరీర్ అవకాశాలపై అవగాహన లేమి :** నేను టీచర్ అవ్వాలంటే ఏమి చదవాలి? వెంటనే ఉద్యోగం చేయాలంటే ఏమి చదవాలి? కానిస్టేబుల్‌కి ఏమి చదవాలి? ఇవన్నీ పిల్లల నుండి మేము వినే ప్రశ్నలు. ఈ కెరీర్ అవకాశాలపై సమగ్ర విశ్లేషణ, ఉద్యోగాలకు ఉండాల్సిన అర్హత, నైపుణ్యాలపై అవగాహన హై స్కూల్ స్థాయి నుండే కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది.
- **అపోహాలు :** పెద్ద పెద్ద లక్ష్యాలను చేరాలంటే ఆర్థికంగా బలమయిన కుటుంబం కావాలి. మార్కులు బాగా వస్తేనే మంచి కోర్సులు చదవగలం, ఆటలు, ప్రత్యేక నైపుణ్యాలు ఉన్నవాళ్ళు మంచి లక్ష్యాన్ని చేరుకోలేరు అనే అపోహల నుండి బయటకి తీసుకువచ్చి, వారికి చుట్టూ ఉన్న అవకాశాల పైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.
- **ఉద్యోగ నైపుణ్యాలు :** మంచి ఉద్యోగం రావాలంటే కేవలం మార్కులు ఒకటే సరిపోవనే విషయం వివరించి తగు నైపుణ్యాలపై తర్ఫీదుని ఇవ్వడం అవసరం.
- **జీవన నైపుణ్యాలు :** లక్ష్యం ఎంపికలో నిర్ణయాలు తీసుకోవడం, లక్ష్య సాధనలో సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాలు పెంపొందించుకోవడం, ఎంచుకున్న రంగంలో సృజనాత్మకతతో పోటీపడటం లాంటి విషయాలపై పూర్తి అవగాహన కల్పించడం అవసరం.

## 3. విధానం - Approach

- సమయం : 3 గంటలు
- ఓరల్ సర్వే : ఈ సర్వే ద్వారా వారికి లక్ష్యంపై, నైపుణ్యాలపై ఉన్న కనీస అవగాహనను తెలుసుకోవడం.
- నిర్ణయాలు తీసుకోవడం (Decision Making), సృజనాత్మక ఆలోచన (Creative thinking), సమస్యా పరిష్కారం (Problem Solving) నైపుణ్యాలపై యాక్టివిటీ రూపంలో ఆడియో విజువల్స్ రూపంలో అవగాహన.
- లక్ష్యం ఎంపిక, లక్ష్యంలో రకాలు, ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంపిక చేసుకోవడం అనే విషయాలపై అవగాహన.
- కొన్ని నిజ జీవిత విజయ గాథలను వివరించుట.
- ప్రతీ వృత్తి గొప్పదే అనే విషయాన్ని వివరిస్తూ, కొన్ని వృత్తులపై అవగాహన.
- 10వ తరగతి తరువాత నుండే కెరీర్ మరియు తదుపరి పై చదువులకి ఉన్న వివిధ మార్గాలను సూచించడం.
- PCT మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే స్కాలర్షిప్ ప్రోగ్రాంల గురించి వివరణ.

## 4. ప్రాజెక్ట్ షెడ్యూల్ - Project Schedule

**SETHU Phase - 1 Schedule**

| S.No | Name of the School | Date and Time | No. of Students |
|---|---|---|---|
| 1 | ZPHS Madhavapatnam | 27.09.2018 / 10:30 AM to 1:00 PM | 47 |
| 2 | ZPHS Pavara | 27.09.2018 / 02:30 PM to 4:40 PM | 30 |
| 3 | ZPHS Unduru | 28.09.2018 / 10:30 AM to 1:00 PM | 74 |
| 4 | ZPHS V K Rayapuram | 28.09.2018 / 02:30 PM to 4:45 PM | 93 |
| 5 | ZPHS Navara | 29.09.2018 / 10:30 AM to 1:00 PM | 96 |
| 6 | ZPHS Chandrampalem | 29.09.2018 / 02:30 PM to 4:30 PM | 34 |
| 7 | ZPHS G.Medapadu | 01.10.2018 / 10:30 AM to 1:15 PM | 94 |
| 8 | ZPHS Pedabrahmadevam | 24.10.2018 / 10:30 AM to 1:15 PM | 50 |
| 9 | ZPHS Vetlapalem | 24.10.2018 / 02:30 PM to 4:40 PM | 185 |
| | Total No of Students | | 703 |

## 5. ప్రాజెక్ట్ టీం - Project Team

1. **N. శ్రీనివాస్, ప్రాజెక్ట్ లీడ్, పడాల చారిటబుల్ ట్రస్ట్.**
2. **K. వెంకట ప్రసాద్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, పడాల చారిటబుల్ ట్రస్ట్.**

## 6. పంపిణి - Distribution

♣ సేతు చేతిప్రతి (Handout) :




కేవలం ఒక తరగతిలో పూర్తి స్థాయిలో కెరీర్ పై అవగాహన కలిగించడం సాధ్యం అవ్వదు కాబట్టి, పిల్లలకోసం ప్రత్యేకంగా ఒక చేతిప్రతి (Handout) ని తరగతికి హాజరైన ప్రతీ విద్యార్థికి ఇవ్వటం జరిగింది. ఇందులో పదవ తరగతి తరువాత ఉండే వివిధ కోర్సులు, ఉద్యోగాలు, ఉపకారవేతనాలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ మొదలగు అంశాల గూర్చి వివరించి ఉంటుంది.

♣ కెరీర్ అవగాహనా చిత్రం (Career Guidance Banner) :

పదవ తరగతి తరువాత ఉండే పై చదువులు, ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు, పదవ తరగతి మార్కుల ద్వారా ప్రవేశాలు, ప్రత్యేక డిప్లొమాలు, ప్రైవేటు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు వంటి అంశాలను తెలియజేస్తుంది. ప్రోగ్రాం జరిపిన ఈ తొమ్మిది పాఠశాలల్లోనూ ఈ అవగాహనా చిత్రం ఇవ్వటం జరిగింది.



## 7. విద్యార్థుల స్పందనలు - Students Feedbacks

- నాకు డ్రాయింగ్ టీచర్ అవ్వాలని ఉంది. ఈ ప్రోగాం వల్ల *నా లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలనే ఆసక్తి, ధైర్యం, పట్టుదల, అలాగే నా అంతట నేను ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చే అవగాహన పెరిగింది* - ***G. Swarna Kamala, ZPHS, Madhavapatnam.***
- నాకు డాక్టర్ అవ్వాలని ఉంది. మా పేరెంట్స్ డాక్టర్ వద్దు అన్నారు. నేను ఎలాగైనా సరే పేరెంట్స్‌ని ఒప్పించి *డాక్టర్ అవ్వాలనే నా లక్ష్యాన్ని మాత్రం వదులుకోను* - ***M. Krishna Kalyani, ZPHS, Madhavapatnam.***
- ఈ ప్రోగ్రాం ద్వారా మన మనసుకు నచ్చిన, మనకు *ఆసక్తి ఉన్న అంశాన్ని లక్ష్యంగా ఎంచుకోవాలని అర్థం అయింది.* లక్ష్యం లేనిదే మనం ఏమి సాధించలేము - ***Satya Veni, ZPHS, Madhavapatnam.***
- నన్ను కూడా చిన్నబాబు లాగ ఏడిపిస్తున్నారు, కామెంట్స్ చేస్తున్నారు. ఎందుకంటే నా voice అమ్మాయిలా ఉంటుంది అని ఏడిపిస్తున్నారు. మీరు చెప్పినప్పటి నుంచి చెవిటి కప్పలాగ పట్టించుకోకుండా *వాళ్ళ మాటలు నా లక్ష్యానికి ఆటంకం కాదు అని నిరూపిస్తున్నాను* - ***P. Chandra Sekhar, ZPHS, Madhavapatnam.***
- 10th తర్వాత చదువు ఆపేయాలి అని చాలా మంది అనుకుంటారు. కాని, *scholarships ఇచ్చే సంస్థలు చాలా ఉన్నాయి* కాబట్టి మనం చదువు ఆపకూడదు బాగా చదువుకుని మన గోల్‌ని రీచ్ అవ్వాలి - ***R. Rajeswari, ZPHS, Unduru.***
- నేను ఈ ప్రోగ్రాం ద్వారా చాలా తెలుసుకున్నాను. *మనం కష్టాలలో ఉన్నా మన తెలివితేటలతో ఏ పని అయినా చేయవచ్చు* - ***P. Suji, ZPHS, Navara.***
- మా ఇంటిలో నన్ను 10th తరువాత ఇంక చదివించరు. నేను 10th తరువాత ఏమి చెయ్యాలో తెలియక చాలా భయపడ్డాను. ఈ క్లాసు ద్వారా *ఏ వృత్తి అయినా గొప్పదే.* మనం చేసే ఏ పని అయినా స్వచ్ఛమైన మనస్సుతో చేస్తే అది తప్పక గొప్ప స్థాయికి చేర్చుతుంది అని నాకు అర్థమయింది - ***T. Chandrika, ZPHS, Navara.***
- ఈ ప్రోగ్రాంలో నాకు బాగా నచ్చింది *problem solving* నేను కూడా చిన్నబాబు లాగ ఎవరు ఏమన్నా పట్టించుకోకుండా ఉంటాను. నా గోల్ ఇంజనీర్ - ***Bhuvana, ZPHS, Navara.***
- నాకు క్రియేటివ్ థింకింగ్ అనేది చాలా నచ్చింది. ఒకవేళ నాకు ఉద్యోగం రాకపోతే ఈ క్లాసులో చెప్పినట్టుగా అన్నీ పాటిస్తాను. *నా మెదడుకు పదును పెడతాను* - ***D.V. Durga - - Lakshmi, ZPHS, Navara.***

- ఈ క్లాసులో నాకు బాగా నచ్చిన అంశం ప్రతీ వృత్తి గొప్పదే. ఒకవేళ నాకు *ఉద్యోగం రాకపోయినా ఏదో ఒక వృత్తి చేసి నా పేరెంట్స్‌ని బాగా చూసుకుంటాను* - **Y.D.V. Venkata Satish, ZPHS, Navara.**

- మనం ఏదైనా *నిర్ణయం తీసుకుంటే అది భవిష్యత్తులో కూడా ఉపయోగపడేలా ఉండాలని తెలుసుకున్నాను.* నిజంగా ఏ వృత్తి అయినా గొప్పదే. కొంతమంది అవమానించి మాట్లాడతారు ఎందుకంటే వాళ్ళకి ఇది తెలియదు - **G.S.N. Satish Chandra, ZPHS, G. Medapadu.**

- మాకు తెలియని విషయాలు, మాకు ఉపయోగపడే విషయాలు ఎన్నో చెప్పారు. మీరు చెప్పిన ప్రతీ వృత్తి గొప్పదే అనే విషయాలు నాలో *ఒక కొత్త ఉత్సాహాన్ని నింపాయి* - **D. Sushmitha, ZPHS, P.B. Devam.**

- **Sethu** ప్రోగ్రాం ద్వారా ముందు మనకి ఆసక్తి ఆధారంగా లక్ష్యం అనేది పెట్టుకోవాలి అని తెలిసింది. అదే విధంగా *ఆ లక్ష్యాన్ని విభజించుకోవాలని అర్థమయింది.* నేను ఒక ఇంజనీర్ అవ్వాలని నా కోరిక, దీని కోసం నేను ఏ విధంగా ముందుకు సాగాలి అనే విషయం ఈ ప్రోగ్రాం ద్వారా నాకు తెలిసింది - **G. Lakshmi Pallavi, ZPHS, P.B. Devam.**

- మనం ఎంత చదువుకున్నా *మన ఆలోచనలలో వచ్చే మంచి విషయాలు ప్రపంచానికి మేలు కలిగేటట్లు మనకి ఉపయోగపడేటట్లు ఉండాలని అనుకుంటున్నాను* - **Ch. Nageswari, ZPHS, P.B. Devam.**

- *Padala Charitable Trust* వల్ల మేము చాలా విషయాలు తెలుసుకున్నాము. *చాలా పెద్ద చదువులు చదివి కూడా క్రియేటివ్ గా ఆలోచించి చిన్న పనులు చేస్తూ ఎక్కువ సంపాదిస్తున్నారు.* వాళ్ళు చెప్పిన మాటలు నాలో ఆసక్తిని పెంచాయి - **Ch. Bhavan Sai, ZPHS, P.B. Devam.**

- నేను నా లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ క్లాసులో చెప్పిన విషయాలు అన్నీ పాటిస్తాను. అందరిలోనూ పైకి లేచి మాట్లాడటం అలవాటు చేసుకుంటాను. *Problem వచ్చినప్పుడు భయపడకుండా ముందుకు వెళ్తాను* - **P. Dhana Lakshmi, ZPHS, P.B. Devam.**

- మీరు చెప్పినట్లు నేను కూడా *అందరిలాగా కాకుండా సృజనాత్మకంగా ఆలోచించి ప్రజలకు ఉపయోగపడేటట్లు కొత్త కొత్త వాటిని కనుగొంటాను* - **V. Gayatri, ZPHS, P.B. Devam.**

- మా *family* లో నన్ను 10th తర్వాత చదివించను అంటున్నారు. కాని నేను ఎలాగైనా డాక్టర్ అవుతాను. నా వల్ల నలుగురికి ఉపయోగపడేలా చేస్తాను. *ఒక సారి ఫెయిల్ అయినా సరే నేను అనుకున్న గోల్ సాధిస్తాను* - **A. Veera Prabha, ZPHS, P.B. Devam.**

- మనం ఏదైనా సాధించాలి అంటే పట్టుదల ఉండాలి. *మనకి ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని ఎదుర్కోవాలి దానికి పరిష్కారం కూడా ఉంటుంది.* *Padala Charitable Trust* వారు మాకు చాలా మంచి విషయాలు చెప్పారు. ఇలాగే ఇంకా ఎన్నో విషయాలు చెప్పాలని అనుకుంటున్నాను. ***- Krishnaveni, ZPHS, P.B. Devam.***

- *మన లక్ష్యాన్ని సాధించాలంటే అనుక్షణం దానిని చేరుకునేందుకు ఎన్ని కష్టాలు వచ్చినా భయపడకుండా సాధించాలి.* ఒకసారి ఓడిపోయినా రెండవ సారి గెలవగలం ఇలాంటి విషయాలు చెప్పినందుకు చాలా థాంక్స్ ***- T. Santhi Kumari, ZPHS, P.B. Devam.***

- సేతు ప్రోగ్రాంలో ప్రతి ఒక్కరి కథను వాళ్ళు చేసిన కృషిని చాలా వివరంగా చెప్పారు. నిజంగా ఇన్ని విషయాలు ఉన్నాయి అని మీ ట్రస్ట్ వారు వచ్చి మాకు చెప్పేవరకు మాకు తెలియదు. ఈ కార్యక్రమాలు మరింత బాగా వ్యాపించి మాలాంటి ఎందరో విద్యార్థులకు మంచి మంచి జీవితాలను ఇవ్వాలి. *నా గోల్ టీచర్ అదే నా గమ్యం. మీరు చెప్పిన విషయాలు చిన్నప్పటి నుంచే పిల్లలకు బోధిస్తే ఖచ్చితంగా సానపట్టిన వజ్రాల్లాగ తయారవుతారని ఆశిస్తూ నేను ఈ లక్ష్యం తీసుకోవడం జరిగింది* ***- G. Sri Kalyani, ZPHS,Vetlapalem.***

- నాకు 10th అయిపోతే ఏమి చెయ్యాలి, అనే ఒక డౌట్ ఉండేది. నాకు ఒక ఐడియా లేదు ఇప్పుడు **సేతు** ప్రోగ్రాం ద్వారా ఫ్యూచర్‌లో ఒక గోల్ పెట్టుకోవాలి, అప్పుడే మనం ముందుకు వెళ్ళగలం అని తెలిసింది. *నాకు కానిస్టేబుల్ అయ్యి దేశానికి లేక ఒక ఊరికి అయినా సేవ చెయ్యాలని అనిపించేది. ఇప్పుడు ఇదే నా గోల్* ***- K. Dhana Lakshmi, ZPHS, Vetlapalem.***

- 10th తర్వాత ఏమి చెయ్యాలి? అనే విద్యను మీరు మాకు ఈ ప్రోగ్రాం ద్వారా అందించారు. నా లక్ష్యం Gynecologist అవ్వాలని. నేను *దీని మీద రెండు విధాలుగా ప్రయత్నం చేస్తాను. "ఆసక్తి ఆధారంగా" అలాగే "లక్ష్య విభజన"* ***- M. Usha Prasanna, ZPHS, Vetlapalem.***

- మా నాన్న గారు నాకు 10th అయిపోగానే పెళ్ళి చేసేస్తాను అన్నారు, అప్పుడు నాకు ఏమి చెయ్యాలో అర్థం కాలేదు. నా *dream* మొత్తం పోయింది. ఇప్పుడు **సేతు** ప్రోగ్రాం విన్న తరువాత నాకు అర్థమయింది. ఏ సమస్య వచ్చినా దానిని నేను పరిష్కరించుకోగలను. ***- M. Nissika, ZPHS, Vetlapalem.***

## 11. ప్రాజెక్ట్ ఫొటోస్ - Project Photos











# SSS Programme

## Sethu Phase - 1 Report - Samalkot Mandal















